విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శనివారం 28 డిసెంబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00

# కరెంటోళ్లకు ఓ టోల్ ఫ్రీ

## విద్యుత్‌శాఖ అత్యవస సేవలకు 1912 వెహికల్స్




అత్యవసర సేవలకోసం టీజీఎన్ పీడీసీఎల్ టోల్ ఫ్రీని ఏర్పాటు చేసింది. అంబులెన్స్‌తరహా 1912 వాహనాలను అందుబాటులోకి తెలచ్చింది. విద్యుత్ శాఖలో బ్రేక్ డౌన్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్లను వెంటనే క్లియర్‌చేయనుంది. గాలులు, వానల కారణంగా వైర్లపై చెట్లు విరిగిపడటం, ఓవర్ లోడ్ కారణంగా నగరంలో కరెంట్? నిలిచిపోతే వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారమిస్తే చాలు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం నిమిషాల వ్యవధిలో అక్కడకు వచ్చి సమస్య క్లియర్ చేస్తుంది. ఆఫీసర్లు ఇప్పటికే టోల్ ఫ్రీ పై పెద్దఎత్తున ప్రచారం చేస్తుండగా, సర్వీస్ ఇవ్వడానికి ఓరుగల్లుకు రెండు 1912 వెహికల్స్‌చేరుకున్నాయి.వాహనంలో రెస్పాన్స్ టీం, ఎమర్జెన్సీ కిట్.వానాకాలంలో, ఎండాకాలంలో మాములుగా కరెంట్ నిలిచిపోయే సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. సమస్య తెలుసుకోడానికి సిబ్బంది అక్కడకు రావడం, కావాల్సిన వైర్లు, ట్రాన్స్ ఫార్మర్, ఇన్సులెటర్ల కోసం మరోసారి ఆఫీస్ వెళ్లిరావడం, పోల్ ఎక్కి ఒకరిద్దరు సిబ్బందితో నానాతంటాలు పడి కరెంట్ పునరుద్ధరించడానికి గంటల సమయం తీసుకుంటోంది. అప్పటివరకు ఆ ప్రాంతంలోని వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు.ప్రస్తుతం సంస్థ తీసుకొచ్చిన 1912 ఎమర్జెన్సీ వాహనంలో కరెంట్ వైర్లు, థర్మో విజన్ కెమెరాలు, ఫ్యూజులు, తాళ్లు, కండక్టర్లు, పవర్ రంపం మిషిన్, 9 మీటర్ల వరకు పొడవాటి నిచ్చెన వంటివి అందుబాటులో ఉంటాయి. ఒకవేళ ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయితే వెంటనే మార్చడానికి మరో ట్రాన్స్ ఫార్మర్ తీసుకెళ్లడానికి వెహికల్ రెడీగా ఉ ంటుంది. ఒక్కో వాహనంలో లైన్ మెన్, ఇద్దరు జూనియర్ర్ లైన్?మెన్లు, ఏఎల్?ఎంతో కూడిన ఎమర్జెన్సీ టీం సకాలంలో స్పందించి సమస్యను క్లియర్ర్ చేయనున్నారు. సమస్య తీవ్రతను బట్టి సేవలు.ఎన్‌పీడీసీఎల్ సంస్థ 1912 వాహనాల సేవలను ఇన్నాళ్లూ హైదరాబాద్ వంటి నగరాల్లో అందించగా, ఇప్పుడు వరంగల్‌తోపాటు కరీంనగర్ వంటి సిటీల్లోనూ అందుబాటులోకి వచ్చాయి. వరదలు, విపత్తులు వంటి అత్యవసర సమయాల్లో సమస్య తీవ్రత ఆధారంగా 24 గంటల పాటు 1912 వాహనాలు వారికి కేటాయించిన ఏరియాలో అత్యవసర సేవల కోసం పనిచేస్తాయి.సంస్థ కార్పొరేట్ ఆఫీస్ నుంచి ఈ సేవలను పర్యవేక్షిస్తుంది. వినియోగదారుడు ఈ నంబర్‌కు ఫోన్ చేయగానే అక్కడుండే సిబ్బంది సమస్య, అది ఏర్పడిన ప్రాంతాన్ని తెలుసుకుని సంబంధిత ఏరియా అధికారికి పంపిస్తుంది. అనంతరం ఫిర్యాదుదారుడికి మెసేజ్ వెళ్తుంది. సంబంధిత సిబ్బంది రంగంలోకి చర్యలు తీసుకుంటారు. ఈ ఎమర్జెన్సీ సేవలపై సంస్థ ఉన్నాతాధికారులు రెగ్యూలర్‌గా రివ్యూ నిర్వహిస్తారు.

# ట్రాఫిక్ చలాన్లపై డిస్కౌంట్ ఇయ్యట్లేదు




ట్రాఫిక్ చలాన్లపై డిస్కౌంట్ అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులపై హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ క్లారిటీ ఇచ్చారు.ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్ ఇయ్యట్లేదన్నారు. ఇలాంటి ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఫేక్ పోస్టులతో ప్రజలు తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. పెండింగ్ చలాన్లపై అధికారిక సమాచారం ఉంటే వెబ్ సైట్‌లో అప్ డేట్ చేస్తామన్నారు. చలాన్లపై సందేహాల కోసం 040-27852772 , 27852721 నంబర్లను సంప్రదించాలన్నారు.

# నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ కలకలం




నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ లక్షణాలు కలకలం రేపుతున్నాయి. మర్రిగూడ మండలానికి చెందిన గర్భిణీలో ఫ్లోరైడ్ లక్షణాలు కల్పించాయి. దీంతో యూరిన్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కి పంపారు డాక్టర్లు.రిపోర్టుల తర్వాత గర్భిణీలో కనిపించినవి ఫ్లోరోసిస్ లక్షణాలా కాదా నిర్ధారణ కానుంది.ఓ మహిళలో లక్షణాలుకనిపించడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఏఎన్ఎంలు ఫ్లోరైడ్ సర్వే చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 39,700 జనాభా, ప్రతి ఇంటికి వెళ్లి వారి వివరాలు సేకరిస్తున్నారు ఏఎన్ఎంలు. వ్యవసాయ పనుల్లో భాగంగా అక్కడి బోరు నీరు తాగడం వల్ల, అక్కడ పండించే ఆహారం తీసుకోవడం వల్ల మళ్ళీ ఫ్లోరోసిస్ వ్యాపిస్తుందా అనే అంశంపై అధ్యాయం చేస్తున్నారు డాక్టర్లు.

# బోరుబావిలో మూడేండ్ల చిన్నారి




రాజస్థాన్‌లోని కోట్‌పుత్లీ జిల్లాలో మూడేండ్ల చిన్నారి బోరుబావిలో పడిపోయింది. సరండ్‌లోని కితార్‌పురాలో సోమవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది.బోర్‌వెల్‌లో నుంచి పాపను బయటకు తీసేందుకు 70 గంటలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగు తున్నది. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ టీమ్స్ తో పాటు ర్యాట్ హోల్ మైనర్స్ టీమ్ కూడా రంగంలోకి దిగింది. కితార్‌పురాలోని మూడేండ్ల చెత్నా సోమవారం తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. మధ్యాహ్నం 3 గంటలకు తండ్రి పొలం పనుల్లో ఉండగా చిన్నారి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు 700 అడుగుల లోతు బోరుబావిలో పడిపోయింది. బాలిక మొదట 15 అడుగుల లోతులోనే చిక్కుకుపోయింది. కుటుంబ సభ్యులు రక్షించేందుకు యత్నించగా మరింత కిందకు జారుకుంది. ప్రస్తుతం పాప 150 అడుగుల లోతు వద్ద చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్స్ టీమ్స్ సహాయక చర్యలు ప్రారంభించాయి. పైపుతో బోర్‌వెల్‌లోకి ఆక్సిజన్ పంపిస్తున్నారు.

# మొక్కు చెల్లించుకున్న అన్నామలై



తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నాయూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన దుమారం రేపుతోంది.దీంతో అధికార డీఎంకేపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై ఆరు కొరడా దెబ్బలు భరించి.. మురుగన్‌కు మొక్కు చెల్లించుకున్నారు. అన్నామలై మీడియాతో మాట్లాడుతూ.. డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "డీఎంకే ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు నేను పాదరక్షలు ధరించను. చెప్పులు లేకుండానే నడుస్తా. ఎన్నికల్లో విజయం సాధించడానికి డబ్బులు ఎరగా చూపం. రూపాయి కూడా పంచకుండా ఎన్నికలకు వెళ్తాం. ఎన్నికల్లో విజయం సాధించేంతవరకు చెప్పులు ధరించను" అని అన్నామలై అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో చెడు అంతమైపోవాలని కోరుతూ కోయంబత్తూరులోని తన నివాసంలో ఆరు కొరడా దెబ్బలు కొట్టుకొని... మురుగున్‌కు మొక్కు చెల్లించుకుంటానని అన్నారు. రాష్ట్రంలోని ఆరు మురుగన్ క్షేత్రాలను దర్శించుకునేందుకు 48 గంటలపాటు ఉపవాస దీక్ష చేపడతానన్నారు. ఆ మాట ప్రకారమే శుక్రవారం కోయంబత్తూర్‌లోని తన ఇంటి వద్ద భాజపా మద్దతుదారులు, మీడియా సమక్షంలో మొక్కు చెల్లించుకున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# తెలంగాణ నేతల లేఖలకు టీటీడీ అనుమతి





తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు శుభవార్త చెప్పింది.వారానికి రెండు రోజుల పాటు తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల లేఖలను అనుమతించనున్నట్టు పేర్కొంది. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల లేఖలను పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ఇక్కడి మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు లేఖలు అందించినా అవి బుట్టదాఖలయ్యేవి. తమ లేఖలను కూడా అనుమతించాలని ఇటీవలే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరూధ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కోరారు.హైదరాబాద్ లో ఆస్తులు ఉన్న ఏపీ మంత్రులు, నాయకులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఏపీ సర్కారుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తాజాగా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. వారానికి రెండు రోజుల పాటు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో ప్రత్యేక దర్శనాలకు అనుమతించాలని నిర్ణయించింది.

## మంచి మాట

ఏదైనా గొప్పది సాధించాలనుకున్నప్పుడు శ్రమించే స్వభావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.

## లకావత్ లక్ష్మీ గారి మరణం పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు గారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 27 (మనవార్త ప్రతినిధి)**
లకావత్ లక్ష్మీ గారి మణం పట్ల చింతిస్తూ గిరిబాబు గారి కుటుంభ సభ్యులతో చరవాణీలో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్ రావు గారులిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారి మాతృమూర్తి లకావత్ లక్ష్మి గారు కొద్ధి రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా వారి మరణం పట్ల చింతిస్తూ ఈరోజు గిరిబాబు గారితో వారి కుటంబ సభ్యులతో చరవాణీలో మాట్లాడి సంతాపం తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు గారు.

## పిల్లల మర్రి బాలోత్సవం బృహత్తరమైన కార్యక్రమం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. డిసెంబర్ 27. మన వార్త :**
మహబూబ్ నగర్ పట్టణం లో శుక్రవారం జరుపుకుంటున్న ఈ బాలోత్సవం పిల్లల లో దాగిన నైపుణ్యాలను వెలికితీసే బృహత్తరమైన కార్యక్రమం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని బృందావన్ ఫంక్షన్ హాలు లో జరిగిన మూడవ పిల్లల మర్రి బాలోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంచి కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఇక్కడ రాగానే మనసు సంతోషంతో నిండిపోయిందని అన్నారు. వచ్చే సంవత్సరం ఇంకా గొప్పగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుందామని, భవిష్యత్తు లో నిర్వహించే ఈ కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం ప్రోత్సహం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు బాలోత్సవం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, పిల్లల మర్రి బాలోత్సవం అధ్యక్షులు బెక్కం జనార్ధన్, డాక్టర్ ప్రీతి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కౌన్సిలర్ ప్రశాంత్, బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్ . డిసెంబర్ 27. మన వార్త :**మహబూబ్ నగర్ పట్టణం, పద్మావతి కాలనీ లోని ప్రభుత్వ ఎస్సీ డి డి హాస్టల్ , ఆనంద నిలయం హాస్టల్స్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హస్టల్ పరిసరాలను ఆయన పరిశీలించారు. వార్డెన్లు శివ కుమార్, తిరుపతయ్య లను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్స్ ప్రాంగణంలో కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతుల కల్పన చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం హాస్టల్ విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు అఫ్జల్ ఖాన్




**మేడ్చల్ జిల్లా డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి అంతోని**:శామీర్ పేట్ లో సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు భారత దేశ ప్రభుత్వ సలహాదారు గా ప్రస్థానం మోదలు పెట్టి అంచెలంచెలుగా ఎదిగి రెండు పర్యాయాలు దేశ ప్రధాని గా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. ఆయన సంస్కరణలు దేశ అభివృద్ధి కి ఎంత గానో ఉపయోగ పడతాయని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ హిందీ లో "జిస్ నే దేశ్ కి ప్రజా కా మన్ మోహ్ లియా వహ్ సిర్ఫ్ మన్ మోహన్ హి హై అని చెప్పారు. అంటే దేశ ప్రజల హృదయాలు గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బోయిని బాల్ రామ్,నాయకులు పి. నర్సింహా రెడ్డి,మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, బాబు రావు,మహ్మద్ అజ్మత్,ఉబేద్,అనిల్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతతో చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. డిసెంబర్ 27. మన వార్త :**
ఏకాగ్రతతో చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ విద్యార్థులకు సూచించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ (బి) ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను వీలైనంత త్వరగా తీరుస్తామని, మీరంతా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ప్రిపరేషన్ కావాలని, మీకు అండగా ఉంటూ కావాల్సిన మెటీరియల్స్ ను అందుకు సంబంధించిన పుస్తకాలు, లైబ్రరీ కి కావలసిన అన్ని పుస్తకాలు ఉచితంగా అందిస్తానని హామీ ఇచ్చారు. రానున్న 2-3 సంవత్సరాలు ఏకాగ్రత తో చదివి మంచి స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఉచిత బస్సు ప్రయాణం ఆడ కూతురు కు కల్పించడం వల్ల ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, ఇది తెలియక చాలామంది సన్యాసులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. మీకు వంట చేసే ఆయమ్మ లను గౌరవించాలని, ప్రేమగా మాట్లాడాలని సూచించారు. మీరు ఉన్నత స్థితికి చేరుకొని మీరు కూడా మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, బుద్దారం సుధాకర్ రెడ్డి, వార్డెన్ మధులత, కాలనీ ప్రముఖులు బాలయ్య, చంద్రశేఖర్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కుచం శీను మృతి దేహానికి నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి**
సుజాతనగర్ మండల కేశవపురం గ్రామం సిపిఎం పార్టీ సభ్యుడు కుంచం శ్రీను చనిపోయిన వారి మృతిదేహానికి ఎర్రతోవాచి, పార్టీ జెండా కప్పి ఘనమైన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా మండల కార్యదర్శి వీర్ల రమేష్ గండమాల భాస్కర్ బచ్చలికూర శ్రీనివాస్ నర్రా శివరామకృష్ణ భూక్యా శంకర్ తీట్ల విజయ కూమారి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధువు వరులు ను ఆశీర్వదించిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 27(మనవార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండలం 1.సీతంపేట బంజారా గ్రామపంచాయతీ బోడ రవి తమ్ముడు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించును జరిగినది 2. సుజాతనగర్ గ్రామపంచాయతీ కొరపాటి లక్ష్మణ్ కుమార్తెలు ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య మాజీ మార్కెట్ డైరెక్టర్ బోడ హరినాయక్ డాక్టర్ సాంబశివరావు కొప్పుల నరసింహారావు గాజుల సీతారామయ్య చిట్లూరి సుధీర్ కుమార్ చంద్రగిరి కొండలు సాదుల నరసింహారావు సక్రు బోడ రాందాస్ బీమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్. డిసెంబర్ 27. మన వార్త :**
భారతదేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి మౌనం పాటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గొప్ప మేధావిని భారతదేశం కోల్పోయిందని వారి మరణం దేశానికి తీరని లోటని ఆయన అన్నారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వారి మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా అనేక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఉన్నత స్థితికి చేర్చారని, రాబోయే 100 సంవత్సరాలు కూడా దేశానికి వారు చేసిన సేవలను భావితరాలు గుర్తు చేసుకుంటాయని ఆయన చెప్పారు.తెలంగాణ ఉద్యమం సందర్భంగా వారితో మంచి సత్సంబంధాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సందర్భంగా ఎంతోమంది ఎన్నో అడ్డంకులు సృష్టించినా అందరిని ఒప్పించారని, తెలంగాణ రాష్ట్రం ఇస్తామని మాట ఇచ్చాం కాబట్టి, మాట ప్రకారం తెలంగాణ ఇవ్వాల్సిందే అని ఆయన తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని, , వారికి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని ఆయన తెలిపారు. ఆయన ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు అట్టడుగు వర్గాల వారి సంక్షేమానికి కృషి చేశారని, వారి హయాంలో నే రైట్ టు ఎడ్యుకేషన్, ఆర్టీఐ లాంటి చట్టాలతో పాటు పేదవారికి సంవత్సరం లో వందరోజులు పనిదినాలు కల్పించి వారికి అండగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్, సంజీవ్ రెడ్డి, ఫయీమ్, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు దాసరి శ్యామ్యూల్, బుద్దారం సుధాకర్ రెడ్డి.

## రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్ తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 27 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**
సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ పరిధిలోని సికింద్రాబాద్ రైల్ నిలయంలోని రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్ తో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గత ఏడాది కాలంగా రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయించడం కోసం పక్కా ప్రణాళికతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలను సమన్వయ పరుస్తూ వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు బి మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన అన్ని అనుమతులు పొందిన ఎమ్మెల్యే రైల్వే అధికారులను కలిసి త్వరితగతిన బ్రిడ్జి ల నిర్మాణం మొదలుపెట్టాలని కోరుతూ.బ్రిజీల నిర్మాణం కోసం రైల్వే అధికారులు సహకారం చాలా ఉన్నదని అందుకు మల్కాజిగిరి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన పలు ఇతర సమస్యలు ఆర్. కె పురం ఫ్లై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మించాలని,తుర్కపల్లి ఆర్.యు.బి నిర్మాణం కోసం అన్ని అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లభించాయని రైల్వే శాఖ పనులు త్వరగా ప్రారంభించాలని.బొల్లారం బజార్ కొత్త బస్తీ ప్రాంతంలో రైల్వే స్థలంలోని నాలా సమస్యను టన్నెల్ విస్తరించి పరిష్కరించాలని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ మరియు మల్కాజిగిరి లోని రైల్వే క్వార్టర్స్ దుర్గా మాత టెంపుల్ దశాబ్దాలుగా క్రితం ప్రతిష్టించడం జరిగింది,ఈ ఆలయాలను కూల్చి వేయాలని రైల్వే అధికారులు నోటీసులు జారీ చేయడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ని ఆశ్రయించడంతో ఈ రైల్వే జనరల్ మేనేజర్ తో జరిగిన సమావేశంలో దశాబ్దాలుగా అక్కడి ప్రజలు నమ్మకంగా అమ్మవార్లను కొలవడం, తెలంగాణ రాష్ట్ర ప్రతీక అయిన బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడాలని, ఆలయాలను కూల్చే ఆలోచన విరమించుకోవాలని.వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో రైల్వే స్థలం ప్రహారీ గోడను ఆనుకుని ఉన్న చిన్నపాటి స్థలంలో స్థానిక పేద మహిళలు కుట్టు మిషన్ ఏర్పాటు చేసుకుని,జీవనోపాధి సాగిస్తున్నారని, ఆ స్థలం ఖాలి చేయాలని రైల్వే అధికారులు బోర్డు ఏర్పాటు చేశారని, మహిళలకు న్యాయం.చేయాలని ఎమ్మెల్యే కోరారు.సానుకూలంగా స్పందించిన అరుణ్ జైన్ త్వరలోనే వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు.బి.లు ప్రారంభంఅవుతాయని,ఆర్.కే పురం ఫ్లై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు పంపిస్తామని ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, జీ.కే.హనుమంతరావు , చిన్న యాదవ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఆర్థిక , ఆధ్యాత్మిక , ఆధ్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**-కూన శ్రీశైలం గౌడ్..**




**కుత్బుల్లాపూర్,డిసెంబర్,27,(మన వార్త)**
మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... 1982 నుండి 1985 వరకు %=దీ×% గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా మరియు 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు.. అలాగే పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారు.భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నుడు మన్మోహన్ సింగ్.. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలో జరిగిందన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు.ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, ఇలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌదశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు, తోఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకం అవనతం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)**ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సి ఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు.

## కల్వకుర్తి అసెంబ్లీలో సంస్థగత ఎన్నికల సమావేశం



**డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి**

నాగర్ కర్నూలు జిల్లా సంస్థగత మండల ఇన్చార్జులు మండల అధ్యక్షుల సమావేశం. ఈరోజు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో సంస్థగత మండల ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, జాతీయ బీసి కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి, సంస్థ గత ఎన్నికల అధికారి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రావు, సంస్థగత ఎన్నికల అధికారి కట్ట సుధాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ చారి, నాయకులు దుర్గ ప్రసాద్, శేఖర్ రెడ్డి, నరేందర్ రావు, గోరటి నరసింహ,చెక్కల లక్ష్మణ్, పాషా, మన్య నాయక్, నర్సింహ, పద్మ ప్రశాంత్, వెంకటేష్, బక్కి కుమార్, శానమోని పాండు ప్రసాద్, శ్రీనివాస్ చారి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు ఆర్డర్ కాపీలు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ఇల్లంతకుంట డిసెంబర్: 27 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

ఇల్లంతకుంట: మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రజా భవన్ కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు ఆర్డర్ కాపీలు అందజేత,ఇల్లంతకుంట మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన శ్వేత,కందికట్కూరు గ్రామానికి చెందిన నాగమణి,ఇల్లంతకుంట పట్టణానికి చెందిన వందనకు,అంగన్వాడి టీచర్ గా ప్రమోషన్ రావడం వలన.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్డర్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయల ఆర్థిక సాయం



**డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో రాయి కంటి సాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ తో కలిసి సాలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సాలమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జైపాల్ యాదవ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జోగు వీరయ్య నాయకులు మంగళపల్లి నరసింహ లాయక్ ఆలీ పాండు సురేష్ బిక్షపతి రాజు శ్రీకాంత్ జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలకు తక్షణమే శిక్షణ అందించాలి



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 27) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రాత్రింబవళ్లు వైద్య సేవలను అందిస్తున్న ఆర్ఎంపీలకు తక్షణమే శిక్షణ అందించాలని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కర్రు సంపత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్వికేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ వైద్యులు శక్తికి మించిన వైద్యం చేయకూడదని సూచించారు. కొందరు డాక్టర్ల పేర్లు పెట్టుకుని క్లినిక్ లని బోర్డులను పెట్టుకుని వైద్యం చేస్తున్నారన్నారు. అలాంటివారు బోర్డులను తొలగించి ప్రథమ చికిత్స పేరుతోనే బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఆర్ఎంపీల క్లినిక్ లపై ఐఎంఏ, నేషనల్ కౌన్సిల్ సభ్యుల పేరుతో దాడులు నిర్వహిస్తూ మా పొట్ట పొట్ట వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం శివుడు, పైడిపాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆగస్టిన్, కోశాధికారి కడివెండి రమేష్, కరిమిళ్ళ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, కార్యదర్శి అబ్బు జయపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి శీను, సీనియర్ వైద్యులు హింగే భాస్కర్, రమేష్, అక్రమ్, రంగు శ్రీధర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బావి భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటు



**గండీడ్. డిసెంబర్ 27.(మన వార్త ప్రతినిధి) :**

గండీడ్ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాలు అర్పించారు మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు అని అన్నారు ఆర్థిక వేత్తగా. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా. అర్థికమంత్రిగా. దేశంలో ఎన్నో సంస్కరణలకు దిశ నిర్దేశం చేసిన వ్యక్తి అని అన్నారు డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత గౌరవనీయులైన ఒకరు ఆర్థిక శస్త్రవేతగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన 1991 లో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ. దేశాన్ని గ్లోబల్ మార్కెట్లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు 2004 నుంచి 2014 వరకు రెండు సార్లు భారత ప్రధానిగా సేవలు అందించడం జరిగింది అని అన్నారు. మన్మోహన్ సింగ్ రాజకీయ ప్రస్థానం 1970 భారత ప్రభుత్వం ఆర్థిక సలహాదారుగా 1976-80 మధ్యకాలంలో రిజర్వు బ్యాంకు డైరెక్టర్ గా1982-85 లో రిజర్వు బ్యాంకు గవర్నర్ గా 1991-96 లో కేంద్ర ఆర్థిక మంత్రి గా 1998-2004లో రాజ్యసభ ప్రతిపక్ష నేతగా 2004 మే 22 నా భారతదేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2009 మే 22 నా రెండవ సారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 1991-2024 వరకు సుదీర్ఘకాలం రాజ్యసభ సభుడిగా బాధ్యతలు స్వీకరించారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన నాయకుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి పిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ రాములు సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆశన్న ఎస్టి సెల్ ప్రెసిడెంట్ కొట్య నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ యాదవ్ డీకే నాయక్ చెన్నారెడ్డి మన్యపు రెడ్డి కృష్ణారెడ్డి దాసయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు



**-నిబంధనల మేరకు చర్యలు..**
**- అతిచేస్తే ఎవరినీ వదలొద్దు..**
**- రాత్రి 12 గంటల వరకే రోడ్లపై అనుమతించండి..**
**- పోలీసులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాలు..**

**జడ్చర్ల, డిసెంబర్ 27:** 31 వ తేదీ రాత్రి కొత్త సంవత్సరం రోజున జడ్చర్ల నియోజకవర్గం అంతటా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. నిందితులు ఎవరైనా వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడ లోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జడ్చర్ల పట్టణ, గ్రామీణ పోలీసు అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, కొత్త సంవత్సరం రోజున ఆనందంగా ఉండాలని, సంతోషంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని అనుకోవడం లో తప్పు లేదని అన్నారు. కొత్త సంవత్సరం రాక సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకోవడం, దైవ ప్రార్థనలు చేసుకోవడం, కుటుంబాలతో ఆనందంగా గడపడం చేయాలని సూచించారు. అయితే కొత్త సంవత్సరం పేరు చెప్పి మితిమీరి మద్యం తాగి రోడ్ల మీదకు రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగి అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని పేర్కొన్నారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో దేశ వ్యాప్తంగా 1.78 లక్షల మంది మరణించారని, మరణించిన వారిలో ఎక్కువ మంది యువతే నని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మితిమీరి మద్యం తాగి రోడ్ల మీద తిరిగే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. 31 వ తేదీ రాత్రి డీజే లు పెట్టి, అల్లరి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి సూచించారు. రాత్రి 12 గంటల వరకు మాత్రమే రోడ్లపై తిరిగే అవకాశం ఇవ్వాలన్నారు. జాతీయ రహదారులు, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జడ్చర్ల టౌన్ సిఐ ఆదిరెడ్డి, రూరల్ సిఐ నాగార్జున, ఎస్ ఐ లు చంద్ర మోహన్, శివనాత్ గౌడ్, రాజా పూర్, బాలానగర్, మిడ్జిల్ ఎస్ ఐలు రవి, తిరుపతి, శివ నాగేష్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో వార్త: పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ శతాబ్దంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథములో నిలిపిన మహోన్నత నాయకుడు మనోహన్ సింగ్ అని అన్నారు. భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటని, ఒక గొప్ప మహా నాయకుడిని దేశం కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ లు శానవాజ్ ఖాన్, ఎజస్,గోరటి శ్రీనివాసులు, రవి, బాలు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాల్వంచ ఎంపీడీవో కార్యాలయం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని. ఏ ఐ టి యు సి,-సి ఐ టి యు,- టి యు సి ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ...గ్రామా లను నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సరిపడా జీతాలు ఇవ్వడంలో, వారి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని. పారిశుద్ధ్య కార్మికులు సరిపడ జీతాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పారిశుధ్య కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని. పిఎఫ్ ,ఈఎస్ఐ భీమా సౌకర్యం కల్పించాలని. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని,కార్మికులను పర్మినెంట్ చేయాలని. కార్మికుల జీతం గ్రామపంచాయతీ నిధుల నుండి కాకుండా నేరుగా ప్రభుత్వమే ప్రతినెల చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు,నిమ్మల రాంబాబు, దొడ్డ రవికుమార్ ,సత్యవేణి, సోమలింగం, నీలం భాస్కర్,పూనెం రమేష్, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులు



**బోయిన్పల్లి డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో గౌరవనీయులు భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కి నివాళులర్పించడం జరిగింది. 2004 నుంచి 2014 వరకు భారతదేశానికి ఎన్నో సేవలు అందించిన ఘనత, అలాగే ఆర్థిక సంస్కరణల విషయంలో, ముందుకు తీసుకెళ్లిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని చెప్పుకోవాలి. అలాగే తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ విషయంలో తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలబడి తెలంగాణ రావడానికి కీలక పాత్ర పోషించినటువంటి చరిత్ర అని ప్రధాని మన్మోహన్ సింగ్ ని చెప్పుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరి గ్రామపంచాయతీ కార్మికులు అక్కనపల్లి లచ్చయ్య, కొండవీని నాగరాజు, కత్తెరపాక నరేష్, కురుమ సంజీవ్, కత్తెరపాక వెంకటేష్, దాసరి బాబు, కుడుకల పరశురాం మరియు మిగతా గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాల వారిగా కార్మికులు పాల్గొన్నారు.

## రాజన్న గోవుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ, డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోవులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణ, అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గోశాలలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా చేయాలని సూచించారు. గోవుల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. దాణా, ఇతర విషయాల్లో జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా పశు సంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 27)** భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఆధునిక నిర్మాతగా పేరొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన నేపథ్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సౌమ్యత, వినయానికి ప్రతీక అయిన మన్మోహన్ దేశ రాజకీయాలకు మార్గ దర్శకుడని అభిప్రాయ పడ్డారు. ఆర్ బీఐ గవర్నర్, ఆర్థికమంత్రి, ప్రధానమంత్రిగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నిజాయితీ అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, వలి హైదర్, మారపల్లి కట్టయ్య, మారపల్లి రాజేందర్, వరదరాజు, భాసని మార్కండేయ, మాడిశెట్టి చిరంజీవి, దామరకొండ కొమరయ్య, వలపదాసు రాము తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కొత్తపెల్లి విద్యార్థులు ఎంపిక



**గంభీరావుపేట డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి**
సీఎం కప్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంపిటీషన్స్ ఈ నెల 16వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైసింగ్ ఫిట్నెస్ అకాడమీలో నిర్వహించడం జరిగింది. దీనిలో జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి పాఠశాల హ్యాండ్ బాల్ టీం మెన్ అండ్ ఉమెన్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు ఈనెల 22వ తారీఖున కరీంనగర్ లోని హైట్ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. దీనిలో రాజన్న సిరిసిల్ల బాలుర జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది. బాలికల జట్టు తృతీయ స్థానంలో నిలవడం జరిగింది. దీనిలో భాగంగా జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థులు. పి రామ్ కిరణ్ టెన్త్ క్లాస్, పి స్వాతి మరియు వి శ్రీహర్షిని నైన్త్ క్లాస్ రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి భాను తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగా కొత్తపల్లి పాఠశాల హెడ్మాస్టర్ సార్ వెంకట రామారావు గారు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచాలని సూచించడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 27 30వ తారీకు వరకు వరంగల్ లోని జేఎన్ఎస్ స్టేడియంలో జరగనున్నాయి. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా విద్యార్థులను మరియు పాఠశాల పీడి భాను ని అభినందించడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు



**ఇల్లంతకుంట డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని. పలు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీలు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎన్నికల అధికారిగా గుజ్జ శ్రీనివాస్,జిల్లా నాయకులు,మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ నిర్వహించారు. కంది కట్కూర్ గ్రామంలో బూతు నెంబర్ 264,265,266,267,268 బూత్ అధ్యక్షులుగా చదువాల శ్రీధర్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,రాచకొండ రాకేష్,తాళ్ల పెల్లి కిషన్,పిల్లి గోపాల్ నర్సక్క పేట బూతు నెంబర్ 273 బూత్ అధ్యక్షులుగా దూది సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎన్నుకోబడిన అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూమల్ల అనిల్ కుమార్,శక్తి కేంద్రం ఇంచార్జ్ సదువాల రవి,జంగిటి అజయ్ భూమల ప్రశాంత్,తాళ్లపల్లి నాగరాజు,సిద్ధం మహేందర్,చెక్కిళ్ల ప్రభాకర్ తదితరులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా వార్త కథనాలు అందించిన ఆంధ్రప్రభ సేవలు మర్చిపోలేనివి



**–భారత స్వాతంత్ర ఉద్యమంలో ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక కీలక భూమిక పోషించింది..**
**–ఆంధ్రప్రభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....**
**వేములవాడ డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
ప్రముఖ తెలుగు దినపత్రిక ఆంధ్రప్రభ దేశ స్వాతంత్రానికి పూర్వం 1938 సంవత్సరంలో ప్రారంభించబడి స్వాతంత్ర సంగ్రామ ఉద్యమంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రత్యేక కథనాలు అందించి దేశ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిన ఆంధ్రప్రభ సేవలను మరచిపోలేమని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ పత్రిక ఆంధ్రప్రభ అని ఆది శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను ఆయన చేతుల మీదుగా నిర్వహించారు. ఆంధ్రప్రభ దినపత్రిక ఎప్పటికప్పుడు సమగ్రమైన వార్త కథనాలను అందిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో సామాజిక దృక్పథంతో సమాజ శ్రేయస్సు కోసం ప్రజలను మేలుకొలుపే విధంగా వార్త కథనాలు ఎప్పటికప్పుడు అందివ్వాలని అయన సూచించారు. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. సమాజంలో జరుగుతున్నటువంటి సాంఘిక దురాచారాలను, అవినీతి అక్రమాలు, బాల్య వివాహలను అరికట్టడంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని కోరారు. రాబోయేటటువంటి రోజుల్లో ఆంధ్రప్రభ దినపత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని సూచించారు. నూతన సంవత్సర క్యాలెండర్ ను తన చేతిని మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని తన ఆనందాన్ని ఆది శ్రీనివాస్ వ్యక్తం చేశారు. ఆంధ్రప్రభ పత్రికా రంగంలో పనిచేస్తున్న యాజమాన్యానికి విలేకరులకు, సిబ్బందికి ప్రభుత్వ విప్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పత్రికల విలేకరులు, యూనియన్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం గొప్ప జ్ఞానం మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**డిసెంబర్ 27 మనవార్త ప్రతినిధి**
కడ్తాల్ మండల కేంద్రంలో ధ్యానం గొప్ప జ్ఞానాన్ని ఇస్తుందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ధ్యాన పిరమిడ్ మనకు అందుబాటులో ఉందని జీవ హింస చేయకుండా ధ్యానం చేసి మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం మహా ధ్యాన మహేశ్వర పిరమిడ్ ఆధ్వర్యంలో 11 రోజులపాటు ధ్యానం తో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ ధ్యానం కోసం దేశ విదేశాల నుంచి ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తున్నారు అని తెలిపారు. ధ్యానుల వసతుల కోసం పిరమిడ్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యాన మహా పిరమిడ్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ జోగు వీరయ్య గంప శీను అంజి శ్రీకాంత్ మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ప్రారంభం..




**వేములవాడ డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి జయారపు శ్రీధర్ )**
వేములవాడ పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్డు లో గల మున్నూరు కాపు సత్రం ఎదురుగా శుక్రవారం రోజున మధ్యానం 12.00 గంటలకు ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ను రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ ఇరువురు కలిసి కార్యాలయాలను పారంభించి, పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయ ప్రారంభం అనంతరం జరిగిన సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ,ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్య క్రమాలు నిర్వహించుటకు గాను వేములవాడ పుణ్యక్షేత్రం గల వేములవాడ అనుకూలంగా ఉంటుందన్న ఉద్దేశ్యం తో వేములవాడలో కార్యాలయం ప్రారంభించడం జరిగిందని కొండ దేవయ్య అన్నారు. బీసీ లు ఐక్యంగా ఉండి మన సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని,బీసీలు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా, విద్య, ఉపాధి పరంగా అభివృద్ధి చెందుతకు గాను మనమంతా పోరాడాలన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు చేసిన వాగ్దానాలను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు నెరవేర్చాలన్నారు. బీసీ జనాభా ప్రాతిపదికపై అన్ని ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నాయకులను,మరియు నూతనంగా ఎన్నికైన పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది. సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపూకారి సత్తయ్య మరియు ప్రధాన కార్యదర్శి ఇళ్ళంధుల వెంకటేష్ ల తో పాటుగా,రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం జనరల్ సెక్రటరీ జెల్ల పెల్లి వేంకటేశ్వర రావు, సినిమా హీరో కిరణ్ ఆరు చలపతి రావు,గంగుల అంజలి యాదవ్, పోలాస వాసు, అజయ్ కుమార్,పరమేశ్వర్,బొప్ప దేవయ్య ,ఒంటెల రత్నాకర్ ,గాజుల బాలయ్య,మారం కుమార్,కూరగాయల కొమురయ్య, కొండ కనకయ్య మైలారం రాము,అమరగొండా అజయ్,దండు వినోద్,వంగ వంశీ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు



**–పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్..**
**డిసెంబర్27బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలం (మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**
ఈరోజు పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ఒక మంచి మాజీ ప్రధాని కోల్పోవడం మరియు కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని దేశ ప్రధానిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలాగా దేశ ప్రజలందరికీ సమాన న్యాయం చేసిన ప్రధాని మన్మోహన్ సింగ్ ఆయన మరణం దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది సాధారణ కుటుంబంలో పుట్టి ఆయన గొప్ప ఆర్థికవేత్తగా ఎదగారు. దేశ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు విశేష కృషి చేశారు. దూరదృష్టి కలిగిన రాజనీతియజ్ఞుడునీ దేశం కోల్పోయింది ఆయన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయి. మార్గదర్శకుడిని కోల్పోయాము అపార జ్ఞానం సమగ్రతతో ఆయన దేశాన్ని నడిపించారు. ఆర్థిక సంస్కరణలు జిడిపి వృద్ధిలో ఉరకలు వేయించారు. దివాలా స్థాయి నుంచి దేశాన్ని గట్టెక్కించిన ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అగ్ని పరీక్షలో పివి వెంట ఉండి భారత్ ను గట్టెక్కించిన ఆర్థిక బంధం వారిది దేశ గతిని స్థితిని మార్చిన 1991 బడ్జెట్ నెల రోజుల్లోనే తయారుచేసిన మహన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన సంస్కరణల రూపశిలి మన్మోహన్ సింగ్ ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని కొయ్యడ శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాలగోనాథ్, మెరుగు శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్ పరకాల ఉమ్మడి మండల మీడియా ఇంచార్జ్ ధర్నా వేణుగోపాల్, లక్కం వసంత, ఎండి షఫీ, సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం శివ, పసుల భద్రయ్య గోవింద సురేష్, సుధమల్ల కిషోర్, గూడెల్లి రంజిత్, దుప్పటి రాజేష్, సుధామల్ల రమేష్, ములుగురి శ్రీనివాస్, బొచ్చు కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణంపై కాంగ్రెస్ నాయకుల సంతాపం



**శంకరపట్నం:డిసెంబర్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బస్వయ్య మాట్లాడుతూ.. దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలు అందించిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అన్నారు. వారు చూపిన ఆర్థిక దిక్సూచి,ఇక లేరనే వార్తతో ప్రజలు కన్నీరు పెడుతున్నారన్నారు. 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షారూక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ మీర్జా అరిఫ్ బేగ్, నాయకులు ఇస్సామొద్దీన్, వీరయ్య, జనగాం రాజయ్య, గణపతి, హమీద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**ఇల్లంతకుంట నవంబర్: 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని సోమరంపేట గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన ఏర్పాటు.రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండేందుకే గ్రామాల్లో సమావేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు మండలంలోని సోమరంపేట గ్రామంలో మీకోసం ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా వచ్చిన సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి మాట్లాడుతూ గంజాయి సైబర్ నేరాల మీద యువతకు అవగాహన కల్పించి ట్రాఫిక్ నియమ నిబంధనలు 100 డయల్ మీద మూఢ నమ్మకాలు పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో గ్రామస్తులు పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి..




**జమ్మికుంట, డిసెంబర్ 27( మన వార్త ప్రతినిధి):**మాజి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ దేశానికి తీరని లోటు అని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.జమ్మికుంట పట్టణంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తా లో నాయకులు క్యాండిల్ తో ర్యాలీ నిర్వహించి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గొప్ప ఆర్థిక సంస్కర్తను జాతి కోల్పోయిందనీ,మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు దేశానికి తీరని లోటు అని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా, ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశ ప్రజలు ఏ నాటికి మరిచిపోరని ఆయన సేవలు చిరస్మరణీయం అని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా అనేక గొప్ప చట్టాలను తీసుకొొచ్చి పెనుమార్పులు చేశారని, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, లోక్ పాల్ బిల్లు, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక చట్టాలను అమలు చేసిన ఘనత డాక్టర్ మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని చెప్పారు.క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతం జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్ అని ఆయన ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు.దేశం ఆర్థికంగా అత్యంత క్లిష్ట పరిస్థితల్లో ఉన్నప్పుడు తన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన మహనీయులు మన్మోహన్ సింగ్ అని,ఆయన అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పుదరి రేణుక శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, నాయకులు లింగరావు, ప్రశాంత్, సంపత్, అశోక్, అరవింద్, రాజేందర్, రాజు, సూర్య, రాజ్ కుమార్, జావిద్, అశ్రఫ్, సల్మాన్, సురేష్, వేణు,హరీష్, నాగ, మరియు విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# కుంటుపడుతున్న ఏజెన్సీ విద్య..



**-ఏజెన్సీ విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న ఐటీడీఏ అధికారులు...**

**-ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాలి.పూనెం సాయి డిమాండ్..**

**వాజేడు డిసెంబర్ 27 మనవార్త**

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనమైందని.ఆదివాసి గ్రామాల్లో విద్య వ్యవస్థ మరింతగా దిగజారిపోయినట్లు పూనెం సాయి ఆరోపించారు.వాజేడు మండల కేంద్రములో గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కారం ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ.ఏజెన్సీ విద్య వైఫల్యం జరుగుతుందని, ఐటీడీఏ అధికారులకు ఎన్నో దరఖాస్తులు అందించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి విద్య అభివృద్ధి కోసం నిధులు ఎన్నో వస్తున్నప్పటికీ,రాష్ట్రంలో వివిధ ఆదివాసి గ్రామాల్లో విద్యాభివృద్ధి కనీసం నిధులు కూడా మంజూరు చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు,బడ్జెట్లో గిరిజన ప్రాంతాలకు ఎన్నో కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ అభివృద్ధి నిధులు మాత్రం శూన్యంగానే ఉన్నాయని ఆయన అన్నారు.కోట్ల రూపాయలు వ్యయం చేసినప్పటికీ ఎందుకు ఏజెన్సీ విద్య అభివృద్ధి సాధించడం లేదొ అర్థం కావడం లేదన్నారు,ఏజెన్సీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు తప్ప ,ఆదివాసి విద్యార్థులు లక్ష్యాలను మాత్రం సాధించడం లేదని,ఆదివాసి విద్యార్థుల్లో నైపుణ్యం కనీసం కూడా పెరగడం లేదన్నారు,ఏజెన్సీ ప్రాంతంలోని విద్య రోజుకి అంతరించిపోతుందని అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మౌనం పటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి విద్యార్థులకి విద్య అందని ద్రాక్ష పండు వలె తయారవుతుందని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా పరిధిలోని మండలంలో విద్య వ్యవస్థ పూర్తిగా కుంటూ పడడంతో ఆదివాసి సమాజం విద్యకు పూర్తిగా దూరమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఏజెన్సీ ప్రాంతాలలో విద్య నియామకాలు ఐటీడీఏ ద్వారా జరగాలని,సిఆర్టిలగా మొదటి ప్రాధాన్యత ఆదివాసులకు ఇవ్వాలని ప్రభుత్వాడిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివి ఎంతోమంది యువతీ యువకులు ఉన్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఆదివాసియులకి ఒక ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా నియమితులు కాలేదని దీని కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వాలు చేసే మొండి వైఖరి అని ఆయన అన్నారు.ఆదివాసులు విద్యకి దూరమవుతున్నారంటే ఇది కేవలం ప్రభుత్వ అధికారుల తప్పిదమని ఆయన అన్నారు.ఆదివాసి గ్రామాలలో ఐటీడీఏ అధికారి పాఠశాలలో పర్యటించకపోవడం ఇది చాలా విడ్డూరమని, ఇలా ఉంటే ఆదివాసి విద్యార్థులు విద్యారంగంలో ఎలా?ముందుకు సాగుతారని ఆయన అన్నారు.గతంలో విద్య వ్యవస్థ నియామకాలు జరగడం అది చాలా దుర్మార్గం అని జిల్లా విద్యాధికారి డిడి పోచం చాలా తప్పిదాలు చేశారని ఆయన వల్లే ఈరోజు ఆదివాసి గ్రామాల్లో సరైన విద్యా విద్య అందటం లేదని,ఒక స్కూల్కు వచ్చేసి ఒక్కరే ఉపాధ్యాయులు ఉంటున్నారని దీనివల్ల ఆదివాసి పిల్లలు సరైన విద్యని అందుకోలేకపోతున్నారని ఆయన అన్నారు,వెంటనే జిల్లా విద్యాధికారి డిడి పోశాని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ములుగు జిల్లా కలెక్టర్ ఏజన్సీ విద్యపై సమగ్ర సర్వే చేసి ఆదివాసి సమాజానికి మెరుగైన విద్య అందించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పూనెం ప్రతాప్,కారం ఆనంద్,సతీష్ తదితరులు ఉన్నారు.

# చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 27 (మనవార్త ప్రతినిధి జక్కులు సంపత్ కుమార్)** కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని చుంచుపల్లి సర్కిల్ ఆఫీస్ ను శుక్రవారం నాడు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తనిఖీ చేసారు. సర్కిల్ ఆఫీస్ ఆవరణలో మొదటగా మొక్కని నాటారు.సర్కిల్ ఆఫీస్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ గ్రేవ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సర్కిల్ ఆఫీస్ పరిధిలోని అన్నీ గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.రికార్డుల నిర్వహణ,ఈ సాక్ష్య అప్లికేషన్ ఉపయోగించే విధానం, సీసీటీఎన్ఎస్, కోర్టు డ్యూటీ,పెండింగ్ సమన్లు,వారెంట్లు మొదలుగు వాటిని తనిఖీ చేశారు. సిబ్బంది అందరికీ నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని పనిచేయాలని తెలిపారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరు గంజాయి మరియు సైబర్ నేరాలు దర్యాప్తు తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను డిఎస్పి పరిశీలించారు.చుంచుపల్లి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డిఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయముతో మరింత శ్రమించడంతోపాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులలోను వదలొద్దని సర్కిల్ ఆఫీస్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఏం జరుగుతుందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతోపాటు ముందస్తు సమాచార సేకరణ అవసరమని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని డిఎస్పి తెలిపారు.త్వరలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు ఉన్నందువలన ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలో ఉన్న రౌడీలు మరియు సస్పెక్ట్స్ లను, గుర్తించి ముందస్తు సమాచారం సేకరించి రాబోవు ఎలక్షన్లకు తయారీగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ .వెంకటేశ్వర్లు మరియు సర్కిల్ ఎస్సైలు రమణారెడ్డి, రవికుమార్, రమాదేవి ట్రైనీ ఎస్సై అఖిల మరియు సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ఇండ్లలోనే సంతోషంగా జరుపుకోవాలి..



**-ఏ సిపి శ్రీనివాస్ జీ..**

**-పట్టణంలో ముమ్మరంగా తనిఖీలు..**

**జమ్మికుంట, డిసెంబర్ 27( మన వార్త ప్రతినిధి):** నూతన సంవత్సర వేడుకలు ఇండ్లలోనే సంతోషంగా జరుపుకోవాలని హుజురాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జి సూచించారు.నూతన సంవత్సర వేడుకలను దృష్ట్యా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పయ్యంలోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, పాన్ షాపులు ప్రధాన రోడ్డు లో పోలీస్ లు శుక్రవారం తనికీలు నిర్వహించారు. గంజాయి,డ్రగ్స్,ఎలాంటి మత్తు పదార్థాలు వినియోగించినా,సరఫర చేసినా ప్రజలకు ఎవరైనా ఇబ్బంధి కలిగేలా ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరిమీద ఐనా అనుమానం కలిగినా వెంటనే పోలీసుల సమాచారం ఇవ్వాలని ఏ సిపి శ్రీనివాస్ జీ సూచించారు.ఎలాంటి గొడవలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలను వారి వారి ఇంట్లో సంతోషంగా జరుపుకోవలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనికీలు ఇలాగే కొనసగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఏసీపీ శ్రీనివాస్ జీ, జమ్మికుంట పట్టణ సిఐ వర%శీ%గంటి రవి, వీణవంక ఎస్సై తోట తిరుపతి,ప్రొబేషనరీ ఎస్సై భార్గవ్,ఇల్లంతకుంట ఎస్సై రాజ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.